క్లుప్తంగా

సామూహిక హనుమాన్ చాలీసా సంకీర్తన


హనుమాన్ చాలీసా సంకీర్తన చేస్తున్న భక్త బృందం

మురళీనగర్: అప్పయ్యనగర్‌లోని శ్రీ భూ సమేత విజయవెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సామూహిక హనుమాన్ చాలీసా సంకీర్తన నిర్వహించారు. ఆలయ ఈవో పి.ఎస్.ఎన్.మూర్తి సహకారంతో లోక కల్యాణార్థం శ్రీరామనామంతో కలిపి హనుమాన్ చాలీసాను 108 సార్లు సంకీర్తన రూపంలో పారాయణం చేశారు. సంకీర్తన సేవా సంస్థ శ్రీ హరేరామ సంకీర్తన భక్త బృందం కార్యదర్శి ఎస్.సీతాపతిరావు వివిధ రాగాలలో హనుమాన్ చాలీసాను మధురంగా గానం చేశారు. వీరితోపాటు పాల్గొన్న భక్తులు, గాత్ర సహకారం అందించారు. హనుమాన్ చాలీసాతోపాటు శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో శ్రీ హరేరామ సంకీర్తన భక్త బృందం ఉపాధ్యక్షుడు, ఆధ్యాత్మిక వేత్త ఎంవీ రాజశేఖర్, ఆలయ అర్చకులు, వెంకటేశ్వర ఫౌండేషన్ ప్రతినిధులు, బి.హరినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కండి


మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి

సీతంపేట: దేశంలోనూ, రాష్ట్రంలోనూ రాబోవు ఎన్నికలకు సిద్ధం కావాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బక్క పరంజ్యోతి పిలుపునిచ్చారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో శనివారం జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, తమ పార్టీని ప్రత్యామ్నాయంగా చూపాలన్నారు. భవిష్యత్ కార్యాచరణపై కార్యవర్గ సభ్యులతో చర్చించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బోను కృష్ణ, జిల్లా ఇన్‌చార్జులు సిహెచ్.ప్రభాకర్, బొడ్డపాటి వెంకటరమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దివకాల గంగరాజు, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ పెద్దాడ కనకమహాలక్ష్మి, అసెంబ్లీ అధ్యక్షులు బంగారి రమణ, సవరాల రమేష్, బీవీవీ రమణ, ధనుంజయ్, బొచ్చ వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూలిన చెట్ల కొమ్మలు


బాలయ్యశాస్త్రి లేఅవుట్ రోడ్డులో కొమ్మలు

సీతమ్మధార: సీతమ్మధారలో శనివారం సాయంత్రం కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలు చెట్ల కొమ్మలు కూలిపోయాయి. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని హెచ్‌ఎండీసీ బ్యాంకు ఎదురుగా గల రోడ్డులో ఫ్లెక్సీలు చిరిగిపోయాయి. రోడ్డు మధ్యలో చెట్టు కొమ్మలు పడిపోవడంతో రాకపోకలకు పలువురు ఇబ్బంది పడ్డారు.

కన్నాజీ సేవలు ప్రశంసనీయం

దాబాగార్డెన్స్: ప్రముఖ వాద్య కారుడు, దేశ విదేశాల్లో అనేక ప్రదర్శనలిచ్చి వేలాది మంది అభిమానుల్ని సంపాదించుకున్న కన్నాజీ సంగీత రంగంలో అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన కన్నాజీ సంస్మరణ సభలో పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. నీ స్నేహం పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులు, కళాకారుల్ని అలరించింది. సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు యుగంధర్, మహ్మద్‌ఖాన్, కారెం వినయ్‌ప్రకాష్, కొణితాల రాజు, చెన్నా తిరుమలరావు, యాదీకుమార్, మమతతో పాటు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

అజరామరుడు వైఎస్సార్

- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- ఘనంగా రాజన్న వర్ధంతి వేడుకలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు


నక్కవానిపాలెంలో మహిళలకు చీరలు అందజేస్తున్న గుడ్ల భాస్కరరెడ్డి


వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కె.కె.రాజు, కార్పొరేటర్లు, నాయకులు

సీతమ్మధార: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మరుపురాని మహానేతని, ఆయన సేవలు చిరస్మరణీయమని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతి వేడుకలు శనివారం వాడవాడలా సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కె.కె.రాజు ఆధ్వర్యంలో రాజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ సుభిక్ష పాలన స్వర్ణయుగాన్ని తలపించిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. రాజన్న తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరెన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజాభిమానాన్ని చూరగొన్నారన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కలారి అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్, ఆళ్ల లీలావతి, పి.ఉషశ్రీ, బర్కత్ అలీ, శశికళ, కో–ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, సీనియన్ నాయకులు, వార్డు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- 24వ వార్డు నక్కవానిపాలెంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గుడ్ల భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గుడ్ల అశోక్‌రెడ్డి, కన్నారావు, లోకేశ్, నానాజీ, దల్లి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.
- 24వ వార్డు నక్కవానిపాలెంలోని పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంచారు. నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

42, 50, 51, 53 వార్డుల్లో..

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 42వ వార్డు రైల్వే న్యూకాలనీలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఆళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బిస్కట్ ప్యాకెట్లు అందజేశారు. డైరెక్టర్ ప్రసాదరావు, వెంకటేష్, సూర్యనారాయణ, కంచు రమణమూర్తి, నవీన్, కనకమహాలక్ష్మి, స్వర్ణ, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

- 50వ వార్డులోని పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. పలువురు లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. నాయకులు పప్పల సునీత, పైడి కృష్ణారావు, పొన్నాడ అప్పారావు, సనపల నారాయణస్వామి, ఎం.వెంకటరెడ్డి, వెన్నెల సూర్యనారాయణ, సబ్బవరపు శ్రీను, వేణు, రాంబాబు, రవి, మురళీధర్, సనపల లక్ష్మీకాంత్, పేడాడ సత్యనారాయణ, రామారావు, ధవళ నారాయణరావు, పాతపట్నం రామ్మోహన్, సనపల వరాహ నరసింహ, పూజారి రాము, బాబులు, సనపల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.
- 51వ వార్డులోని పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో మహానేతకు ఘన నివాళులర్పించారు. లవ్ అండ్ కేర్ ఆశ్రమ దివ్యాంగ పిల్లలకు అల్పాహారం అందజేశారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, పైడి ప్రతాప్, బి.తిరుమలరావు, మెట్ట దమయంతి, కరిమిరెడ్డి శ్యామ్, పప్పల లక్ష్మణ్, దువ్వల సింహాచలం, సారిక నూకరాజు, బెవర రాజేశ్వరరావు, రాణి, గణేష్, వినోద్, పైడి రాజు, రమణ, కార్మికులు పాల్గొన్నారు.
- 53వ వార్డులో కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో పార్టీ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌కు నివాళులర్పించారు. మదర్సా పిల్లలకు బర్కత్ అలీ వస్త్రాలు అందించారు. సుశీలమ్మ, లోక్‌నాథ్, హనుమంత్, రామశాస్త్రి, గంట్యాడ దేవుడు, భాస్కరరావు, భాను, సంపత్, లక్ష్మీమ, షేక్ వల్లీ, కై లాష్, సత్యారావు పాల్గొన్నారు.

అప్పన్న ప్రచార సమైక్య నివాళి

సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య ఆధ్వర్యంలో మాధవధారలోని శ్రీముఖ స్కూల్‌లో మహానేత వైఎస్సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. సమైక్య ప్రతినిధి ఆచార్య పి.అర్జున్, ఆధ్యాత్మిక వేత్త ఎంవీ రాజశేఖర్‌లు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందించిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదేనన్నారు. పాఠశాల అధినేత దస్తగిరి, సనపల నారాయణస్వామి, రవికుమార్ స్వామి, ప్రసన్నరెడ్డి, ప్రశాంత్, విద్యార్థులు, సిబ్బంది నివాళులర్పించారు.

49వ వార్డులో..

మురళీనగర్: జీవీఎంసీ 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు నగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలను కొనియాడారు. రాష్ట్ర, పార్లమెంట్, నగర, నియోజకవర్గ, వార్డు, స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వానప్రస్థ వృద్ధాశ్రమంలో అన్నదానం

జీవీఎంసీ 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టాభిరెడ్డి గార్డెన్స్‌లోని వానప్రస్థ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు చేతుల మీదుగా వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, పి.సునీత, కృష్ణారావు, అమర్‌రెడ్డి, రవికుమార్, ప్రసన్నరెడ్డి, ఎం.సునీల్, శ్రీను, అప్పారావు, సరస, మౌళి, కృపా, శంకర్, చైతన్య, కిషోర్ పాల్గొన్నారు.


49వ వార్డులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ అల్లు శంకరరావు, పార్టీ నాయకులు



వానప్రస్థ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేస్తున్న కె.కె.రాజు, కార్పొరేటర్లు


51వ వార్డులో మహానేతకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ


42వ వార్డులో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న ఆళ్ల శ్రీనివాసరావు


50వ వార్డులో పింఛన్ అందిస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్


24వ వార్డులో రాజన్నకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి తదితరులు


వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య సభ్యులు, విద్యార్థులు

ప్రతి ఒక్కరికీ సంక్షేమం


ఎన్జీజీవోస్ కాలనీలో గెడ్డ సమస్యను పరిశీలిస్తున్న సమన్వయకర్త కె.కె.రాజు

సీతంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు అన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని అందించేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలిచిన గొప్పనాయకుడని కొనియాడారు. 26వ వార్డు ఎన్జీజీవోస్ కాలనీలో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పార్టీ వార్డు ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మితో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జోరు వర్షంలోనూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి ప్రతి పేదవాడికి అందేలా సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ వెంట ప్రజలంతా ఉండాలన్నారు. ఎన్జీజీవోస్ కాలనీలోని శ్రీసామ్రాజ్యం అపార్ట్‌మెంట్ వద్ద యూజీడీ మ్యాన్‌హోల్ లీకవుతోందని, అపార్ట్‌మెంట్ ముందున్న గెడ్డలో చెత్తాచెదారం పేరుకుపోయిందని, ఇళ్ల ముందు కేబుల్ వైర్లు వేలాడుతున్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే కె.కె.రాజు స్పందిస్తూ సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, శానిటేషన్ సెక్రటరీలకు సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ దుర్గాప్రసాద్, డైరెక్టర్ పాండవ శ్రీను, వార్డు నాయకులు రేవతిరావు, అమ్మాజి, శేషు, నవాబ్, ఎం.సునీల్, బాబ్‌జాన్, అనురాగ్, హరి, ఫరూఖీ, రోయ్, పాల్, గణేష్, కృపా, నవాబు, సచివాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయికి తెలుగు సినిమా


సినిమాటోగ్రాఫర్ రఘును సత్కరిస్తున్న నరవ ప్రకాశరావు

సీతంపేట: వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలోని గాంధీ సెంటర్‌లో 'తెలుగు సినిమా పోకడలు' అనే అంశంపై సీనియర్ సినిమాటోగ్రాఫర్, కళ్లు సినిమా డైరెక్టర్ ఎం.వి.రఘుతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్లు సినిమా విశాఖలోనే నిర్మించామని, 30 ఏళ్లు గడిచినా ఆ చిత్రం గురించి ఇంకా మాట్లాడుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు సినిమా ప్రపంచ స్థాయికి ఎదిగిన తీరును వివరిస్తూ ప్రతి 20 ఏళ్లకు సినిమా ప్రేక్షకుల అభిరుచులు, వేష భాషలు మారుతుంటాయన్నారు. వాటిని పసిగట్టి తీసిన సినిమాలే బాక్సాఫీస్‌లో నిలబడుతున్నాయని చెప్పారు. ఇటీవల యువత ముందుకొచ్చి సినిమాలు తీయడం, అవి ప్రేక్షకుల ఆదరణ పొందడం శుభ పరిణామమన్నారు. ఇటీవల అల్లు అర్జున్‌కు జాతీయ ఉత్తమ నటుడు అవార్డు, ఆర్‌ఆర్‌ఆర్ పాటకు ఆస్కార్ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. విశాఖ జిల్లా సినిమా అభివృద్ధికి అనువైనదని, ప్రభుత్వం చొరవ చూపాలని సూచించారు. ప్రేక్షకులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ ఎం.వి.రఘు సుమారు 70 సినిమాలకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసి కళ్లు సినిమాతో ప్రాచుర్యం పొందారన్నారు. అనంతరం రఘును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, హస్సన్, ఛాట్ల బాబూరావు, బి.చిన్నారావు, ఉషారాణి పాల్గొన్నారు.

అష్టలక్ష్మీదేవి సహిత మహాలక్ష్మికి కుంకుమార్చన


ప్రత్యేక అలంకరణలో అష్టలక్ష్మీదేవి సహిత మహాలక్ష్మి


శంకరమఠంలో నిర్వహించిన అష్టలక్ష్మీదేవి సహిత మహాలక్ష్మి కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు

సీతంపేట: శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం శంకరమఠంలో అష్టలక్ష్మీదేవి సహిత మహాలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన నిర్వహించారు. శ్రీరామ్ రామ్ గురూజీ పర్యవేక్షణలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ కొఠారి సునీత మాట్లాడుతూ తాళ్లపాక స్వామీజీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. రామ్ రామ్ గురూజీ మాట్లాడుతూ శ్రావణ మాసంలో ఇటువంటి పూజలు చేయడం వల్ల జనులందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ శ్రావణ మాసంలో ఇటువంటి పూజలు చేయాలన్నారు. కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తుల నుంచి ఎటువంటి రుసుం తీసుకోకుండా నిర్వహించిన అన్నమాచార్య ట్రస్టు సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరి


ద్విచక్ర వాహనాన్ని పరిశీలిస్తున్న ద్వారకా ఎస్‌ఐ అప్పలరాజు

సీతమ్మధార: వాహన చోదకులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని ద్వారకా జోన్ ఎస్‌ఐ అప్పలరాజు పిలుపునిచ్చారు. ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధి రామాటాకీస్ సమీపంలో శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా, హెల్మెట్ ధరించేలా వాహన చోదకుకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాల నంబర్ ప్లేట్ బోర్డులపై ప్రత్యేక దృష్టి సారించారు. వాహనాల పత్రాలను పరిశీలించి, అవి లేని వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడి వద్ద లైసెన్స్, సీబుక్, పొల్యూషన్ పత్రాలు కచ్చితంగా ఉండాలని, రవాణా శాఖ ఇచ్చిన నంబర్ ప్లేట్ మాత్రం ఉపయోగించాలని సూచించారు. సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు.

సెయింట్ జోసెఫ్ కళాశాలలో తిజారా ఫెస్ట్


విద్యార్థినులకు మెమొంటోలు అందజేస్తున్న అధ్యాపకులు

కంచరపాలెం: జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం తిజారా ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఫెస్ట్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ, ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సింహాద్రి నాయుడు ప్రారంభించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా యువ పారిశ్రామికవేత్తల దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థినులకు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, పీకే జయలక్ష్మి, డాక్టర్ రజని తదితరులు పాల్గొన్నారు.

91.13 శాతం పింఛన్ల పంపిణీ


గొల్ల కంచరపాలెంలో పింఛన్ అందిస్తున్న క్లస్టర్ ఇన్‌చార్జి పల్లా ఎర్నికుమార్, సాయిలత

కంచరపాలెం: జీవీఎంసీ జోన్–5 పరిధిలో 91.13 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్టు జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ తెలిపారు. ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లోని 24 వార్డుల పరిధిలో మొత్తం 26,529 మంది పింఛన్‌దారులకు గానూ శనివారం నాటికి 25,859 మందికి రూ.6.85 కోట్లు అందజేసినట్లు యూసీడీ ఏపీడీ పద్మావతి చెప్పారు. లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును సచివాలయ కార్యదర్శుల సమక్షంలో వలంటీర్లు, నాయకులు అందించారు. ఆదివారం నాటికి 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జెడ్సీ కృష్ణ తెలిపారు.

కొత్త పెన్షన్ల అందజేత

తాటిచెట్లపాలెం: కొత్త పెన్షన్లను శనివారం చురుగ్గా పంపిణీ చేశారు. 45వ వార్డు తాటిచెట్లపాలెం రామచంద్రనగర్ సచివాలయం పరిధిలో పక్షవాతంతో బాధపడుతున్న బండారు జగదాంబకు మంజూరైన వితంతు పింఛన్‌ను వలంటీర్ భరత్ భవానీప్రసాద్ అందజేశాడు.

- జీవీఎంసీ 53వ వార్డులో కార్పొరేటర్ బర్కత్ అలీ, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.


రామచంద్రనగర్‌లో జగదాంబకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ భవానీప్రసాద్


53వ వార్డులో పింఛన్ నగదు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బర్కత్ అలీ, గుజ్జు వెంకటరెడ్డి

జోన్–5 'ఉత్తర' పరిధిలో పెన్షన్ పంపిణీ వివరాలు

వార్డు	పెన్షనర్లు	నగదు అందుకున్న పింఛన్‌దారులు	శాతం
42	912	822	90.13
43	1,450	1,385	95.51
44	1,183	1,153	97.46
45	822	812	98.78
46	1,311	1,292	98.55
47	1,174	1,099	93.61
48	1,181	1,169	98.98
49	1,685	1,668	98.99
50	628	618	98.40
51	999	978	97.89
52	700	698	99.71
53	773	738	95.47
54	1,033	1,021	98.83
55	1,163	1,153	99.15

వెంకన్న ఆలయాల్లో విశేష పూజలు


సంపత్ వేంకటేశ్వరుడిని సన్నిధిలో భక్తులు


అలంకరణలో కలియుగ వెంకన్న

కంచరపాలెం: శ్రావణ మాస శుద్ధ విదియ సందర్భంగా శనివారం స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. గొల్లకంచరపాలెం కోదండ సీతారామ, ధనలక్ష్మీ దేవి, సంపత్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకుడు శ్యామాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, అష్టోత్తరాలు, తులసీదళ బిల్వార్చనలు చేశారు. శ్రీరామా సేవా సమాజం(యాదవ్) గ్రామాధ్యక్షుడు పల్లా సత్యనారాయణ నేతృత్వంలో కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

- తిక్కవానిపాలెం కలియుగ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు చామర్తి శంకర్‌శర్మ, జగనాథశర్మ ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, అర్చనలు, పంచామృతాభిషేకాలు, తులసీదళ బిల్వార్చనలు నిర్వహించారు. స్థానిక భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.